క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ రూరల్: పట్టణంలోని కార్గిల్ కాలనీ 33కెవి లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా శనివారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ అర్జున్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొడంగల్, పెద్దనందిగామ, టేకుల్‌కోడ్, రావులపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి, సహకరించాలని ఆయన తెలిపారు.

వీరారెడ్డిపల్లిలో ఘనంగా బోనాలు



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

తాండూరు రూరల్: మైసమ్మ తల్లి సల్లాంగ చూడమ్మ అంటూ.. గ్రామస్తులు అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. తాండూరు మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మైసమ్మ అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డోలు, డప్పువాయిద్యాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ



అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ చేస్తున్న అధికారులు, నాయకులు

దుద్యాల్: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఏఈ రవికిరణ్‌రెడ్డిలు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆకారం వేణుగోపాల్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలో మంజూరైన అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ చేశామన్నారు. ఈ భవనాన్ని రూ.20లక్షలు వెచ్చించి నిర్మించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మేరుగు వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మర్పల్లి: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాపూర్ జీపీలో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను తుమ్మల సురేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంజీవరెడ్డి, నర్సాపూర్ తండా మాజీ సర్పంచ్ ధరమ్‌సింగ్, పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వొద్దు
- 26 నుంచి సంక్షేమ పథకాల అమలు



లబ్ధిదారులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దళారులను నమ్మొద్దని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో శుక్రవారం హన్‌మాన్ దేవాలయం, గోపాలకృష్ణ దేవాలయ నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే అధికారులు గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఈ విషయంలో గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మధ్యవర్తులకు ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అవకాశం ఇచ్చి గెలిపించుకుంటామన్నారు. అనంతరం మంబాపూర్‌లో హనుమాన్ దేవాలయ చైర్మన్‌గా వరప్రసాద్ గౌడ్, గోపాలకృష్ణ దేవాలయ చైర్మన్‌గా రాములు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు బాల్‌రెడ్డి, అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దారాసింగ్, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, డాక్టర్ సంపత్, కిరణ్, విద్యాసాగర్, జితేందర్‌రెడ్డి, మల్లేశం, మైపాజ్, డీవై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి ఆడపడుచులకు వరం

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరమని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రైతు వేదిక వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పెద్దేముల్ మండలంలోని 119 మంది లబ్ధిదారులకు రూ.1,19,13,804ల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.



దేవాలయ చైర్మన్లతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



అనంతగిరి: చెక్కులు పంపిణీ చేస్తున్న సుధాకర్‌రెడ్డి తదితరులు



చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ అనంతయ్య

అనంతగిరి: వికారాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు మురళీ, వేణుగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆసిఫ్, బాదం అశోక్, శ్రీనివాస్, రంగరాజు, పరుశురాంనాయక్, మధుకర్, సర్వరాజ్, హనుమంతు, రాజుగౌడ్, జిలాని, శ్రీకాంత్, ఉస్మాన్, రాములు, రహీం, విజయ్‌కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

దోమలో..

దోమ: సీఎం సహాయనిధి పేదలకు వరమని మాజీ సర్పంచ్ అనంతయ్య అన్నారు. బాస్‌పల్లి గ్రామంలో కుర్వ సుగుణమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సలహా మేరకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం సహాయనిధి రూ.39వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నర్సింహులు, హన్మంత్‌రెడ్డి, శంకర్, గోపాల్, వెంకటయ్య, శ్రీనివాస్, మొగులయ్య, అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కుల్కచర్ల: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన ముసలి అనంతయ్యకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు రూ.60వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం అందజేసే సీఎం సహాయనిధిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రభూపాల్, చిన్న పులింగ వెంకటేశ్, సోమలింగం, షర్ఫొద్దీన్, శివ, శింబు, తదితరులు పాల్గొన్నారు.

నివాళి



శోభ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ: పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తన చిన్నమ్మ తమ్మన్నగారి శోభ దశ దినకర్మకు హాజరయ్యారు. శివారెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు శాంతకుమార్, నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



బీటీరోడ్డును ప్రారంభిస్తున్న అధికారులు

కుల్కచర్ల: అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని చౌడాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ నుంచి కామారం వరకు రూ.1.25కోట్లతో బీటీరోడ్డు పనులను శుక్రవారం పంచాయతీరాజ్ అధికారులు, స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం కేవలం కాగితాల్లో మాత్రమే అభివృద్ధిని చూపించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని బీటీరోడ్లను వేయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ సుదర్శన్, ఏఈ మణికుమార్, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, రాజేందర్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, వెంకటయ్య, నిరంజన్ రెడ్డి, చంద్రమౌళి, మల్లయ్య, రాములు, కృష్ణయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

శివమాలధారణ పవిత్రమైనది



దుద్యాల్: హస్నాబాద్‌లో దీక్ష చేపట్టిన శివస్వాములు

కుల్కచర్ల: శివమాలధారణ పవిత్రమైనదని మల్లికార్జున సేవాసమితి అధ్యక్షుడు చెన్నయ్య గురుస్వామి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో శివమాల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియమనిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తే ముక్తి లభిస్తుందన్నారు. మాలధారణతో జీవనశైలి మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. స్వాములు కృష్ణయ్య, ముకుంద, గోపాల్, వెంకటయ్య పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: హస్నాబాద్ గ్రామంలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాయలంలో పురోహితుడు ప్రేమ్ శంకర్ ఆధ్వర్యంలో 20 మంది శివస్వాములు మండల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా స్వాములు స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. దీక్షచేపట్టిన వారిలో సంజీవ, శ్రీనివాస్, కృష్ణ, వినయ్‌కుమార్, శివ, భీమేశ్, మోహన్, అశోక్, శ్రీనాథ్, చింటు, అనిల్, భాస్కర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మలుపులతో జాగ్రత్త..!

- ముళ్ల పొదల తొలగింపు
- కాంగ్రెస్ నేతలను అభినందించిన వాహనదారులు, గ్రామస్తులు



చింతకుంట మలుపులో ముళ్లపొదలను తొలగిస్తున్న జేసీబీ యంత్రం

ధారూరు: రోడ్డు మూల మలుపుల్లో వాహనదారులు ప్రయాణం చేయాలంటే భయంగా, జాగ్రత్తగా వెళ్లాల్సివచ్చేది. రోడ్లకిరువైపుల పెరిగిన ముళ్ల పొదలు, చెట్లతో తరుచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పెరిగిన చెట్లను, ముళ్లపొదలను కత్తిరించే వారు కరువయ్యారు. ఈ విషయం గమనించిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్వచ్ఛందంగా డబ్బులు వెచ్చించి జేసీబీతో తొలగింపజేశారు. ధారూరు మండల పరిధిలోని చింతకుంట, హరిదాస్‌పల్లి గ్రామాల మధ్య పలు రోడ్డు ములుపులు ఉన్నాయి. ఈ మలుపుల వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కానరాక వాహనాలు ఢీకొని ప్రమాదాలు సంభవించేవి. దీన్ని దృష్టిలో పెట్టుకుని చింతకుంట మాజీ సర్పంచ్ భర్త ప్రభాకర్‌రెడ్డి, ధారూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మాణిక్యం రోడ్డు మలుపుల్లో పెరిగిన చెట్లు, పొదలను తొలగింపజేశారు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు వారిని అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.

విద్యా వ్యవస్థపై మతోన్మాదుల దాడి

- ప్రొఫెసర్ రత్నం



మాట్లాడుతున్న రత్నం

తాండూరు టౌన్: ప్రభుత్వ విద్యా వ్యవస్థపై మతోన్మాదుల దాడి జరుగుతోందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కేవై రత్నం పేర్కొన్నారు. కుల అసమానత నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల 9వ సంస్మరణ సభ స్థానిక ప్రభుత్వ నంబర్‌వన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం అమలు చేయడమనేది బీజేపీ కుట్రలో భాగమేనన్నారు. అగ్రవర్ణాల అహంకారానికి, అంబేడ్కరిజానికి మధ్య జరిగిన ఘర్షణలోనే రోహిత్ వేముల బలవన్మరణానికి పాల్పడ్డాడని విమర్శించారు. ఆయన మృతికి మతోన్మాదశక్తులే కారణమని ఆరోపించారు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు దళిత, గిరిజన, బీసీలకు చదువు అందకుండా చేస్తున్నారన్నారు. దళిత ఉపాధ్యాయులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కేసులు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కెఎఎస్‌పీఎస్ ఆలిండియా కన్వీనర్ లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె చక్రవర్తి, ఎర్ర మోహనకృష్ణ, శ్రీనివాస్, నరేశ్, కృష్ణ, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎబ్బనూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం



పశుగ్రాసం విత్తనాలు అందజేస్తున్న డాక్టర్ స్వేత

ధారూరు: ఎబ్బనూర్ గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కేరెల్లి శ్రీసత్యసాయి సార్వజనిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 350 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించారు. 80 ఆవులకు, 120గేదెలు, దూడలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 41 ఆవులు, గేదెలకు చుడి పరీక్షలు చేశారు. అనంతరం కొంతమంది రైతులకు పశుగ్రాసం విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధారూరు పశువైద్యాధికారి స్వేత, రిటైర్డ్ పశువైద్యశాఖ ఏడీ పున్నయ్య, వీఏఎస్ శ్యాంరావు, సిబ్బంది బాబురావు, భీమయ్య, కాశప్ప, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వేతనాలు విడుదల చేయాలి



డీఆర్‌డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నవీన్‌కుమార్

అనంతగిరి: సకాలంలో వేతనాలు విడుదల చేయాలని ఎస్‌ఆర్‌డీఎస్ (ఉపాధిహామీ) ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా వేతనాలు ఆలస్యంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా రెండు నెలల వేతనం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వేతనాలు సకాలంలో విడుదలకాకపోవడంతో తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయంలో వెంటనే స్పందించి సకాలంలో వేతనాలు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, శ్రీనివాస్, సైదులు, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అందుబాటులో జొన్న విత్తనాలు

బంట్వారం: కోట్‌పల్లి రైతు వేదికలో సీఎస్‌వీ-15 రకం సబ్సిడీ జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఈఓ సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు రూ.250 చెల్లించి 5కేజీల బస్తా తీసుకోవాలని సూచించారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

◆ రైతుదీక్షకు తరలిన నాయకులు

దౌల్తాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో టీఆర్‌ఎస్ నిర్వహించిన రైతుదీక్షకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తరలివెళ్లారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు వెళ్లారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే కేటీఆర్ ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టినట్లు తెలిపారు.

◆ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

కుల్కచర్ల: బడీడు పిల్లలు బడిలో ఉండాలని కుల్కచర్ల మండల సీఆర్పీ గాంగ్య నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కామునిపల్లి గ్రామానికి చెందిన బోయమోని మహేశ్ మధ్యలో మానేశాడు. విషయం తెలుసుకున్న గాంగ్య నాయక్ వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. తిరిగి బడిలో చేర్పించారు. తల్లిదండ్రులు పిల్లలను బడి మాన్పించి పనుల్లోకి పంపొద్దని సూచించారు.

◆ మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కొడంగల్ రూరల్: పట్టణంలోని 12వార్డుకు చెందిన గుండ్లకుంట అబ్దుల్ అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

◆ బంట్వారంలో..

బంట్వారం: రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రమేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు సాయం చేశారు.

◆ ఉపాధ్యాయ కుటుంబానికి పరామర్శ

యాలాల: పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాములు కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆర్‌బీఎల్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. రాములు తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందడంతో బాధితుడి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా బాధ్యులు వెంకట్‌రాంరెడ్డి, మొగులయ్య, శ్రీధర్‌రెడ్డి యాలాల మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలకుగాను ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్)ను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ నర్సిములు తెలిపారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సహకార బ్యాంకులో 2018, మార్చి 31నాటికి తీసుకున్న రుణాలకు వడ్డీ భారం తగ్గించేందుకు ఏకకాలంలో రుణాలు చెల్లించే విధంగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ బూచన్‌పల్లిలో బోనాలు

మర్పల్లి: మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా బోనాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మధ్యాహ్నం రక్తమైసమ్మకు, పెద్దమ్మతల్లికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

◆ హెల్మెట్ తప్పనిసరి



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న సీఐ రఘురాములు

బంట్వారం: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ధారూరు సీఐ రఘురాములు పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి ఎస్ఐ అబ్దుల్‌గఫార్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు కొనసాగుతున్న సర్వే



కుల్కచర్ల: భూములను పరిశీలిస్తున్న ఫారెస్ట్‌రేంజ్ అధికారి అబ్దుల్ హాయ్, తహసీల్దార్ ప్రభు



మోమిన్‌పేట: భూములను సర్వేచేస్తున్న తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి తదితరులు

- సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలన
- లబ్ధిదారుల గుర్తింపు పనిలో అధికారులు బిజీ

దుద్యాల్: రైతు భరోస పథకం అమలుచేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ వేగం చేసింది. దీనికోసం అధికారులు సాగుకు యోగ్యంకాని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. వాటిని రికార్డులో నమోదు చేస్తున్నారు. దుద్యాల్ మండల కేంద్రానికి సమీపంలో సర్వే నంబర్ 191లో 10 ఎకరాల భూమి గుట్టలుగా ఉన్నట్లు తహసీల్దార్ కిషన్, వ్యవసాయ అధికారి హిమబిందు శుక్రవారం గుర్తించారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: అటవిభూములు వ్యవసాయ భూములక్రింద వర్తించవని అటవిశాఖ అధికారి అబ్దుల్ హాయ్ అన్నారు. చౌడాపూర్ తహసీల్దార్ ప్రభుతో కలిసి ఆయన మొగుళ్లపల్లి గ్రామంలో పలు భూములను పరిశీలించారు. పట్టాలు ఉండి వ్యవసాయం చేస్తే వాటిని సాగుభూమిగా గుర్తిస్తారని అధికారులు పేర్కొన్నారు. అటవిభూములకు సంబంధించి ఎలాంటి ధ్రువపత్రాలు లేకుంటే వాటిని పరిగణలోకి తీసుకోరన్నారు.

కుల్కచర్ల: మండల పరిధిలోని వ్యవసాయేతర భూముల గుర్తింపునకు తహసీల్దార్ మురళీధర్ ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహిస్తున్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: సాగుకు యోగ్యం కాని భూములను పకడ్బందీగా గుర్తించాలని తహసీల్దారు మనోహర్ చక్రవర్తి పేర్కొన్నారు. మోమిన్‌పేట, మేకవనంపల్లి గ్రామాల్లో సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమిన్‌పేట, బూర్గుపల్లి, మేకవనంపల్లి, అంరాధికలాన్, మొరంగపల్లి, కేసారం, ఏన్కతల, టేకులపల్లి, దేవరంపల్లి, చక్రంపల్లి, చీమల్‌ధరి గ్రామాల్లో వ్యవసాయ భూములను వెంచర్‌లుగా చేసి విక్రయించారన్నారు. అలాంటి భూములు వ్యవసాయ యోగ్యానికి అనుకూలం కావన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని ఆయా గ్రామాల్లో కోళ్ల ఫారాలు, పెట్రోల్‌బంకులు, గుట్టలు స్థలాలు గుర్తించారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ నెల 20వరకు క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందని తహసీల్దారు గాయత్రి తెలిపారు.



దౌల్తాబాద్: సర్వే చేస్తున్న అధికారులు

CITATION
IN THE COURT OF THE CIVIL JUDGE AT SEDAM
F.D.P.No.4/2016

Devamma W/o Ashreddy Kankurti, Age: 60 Years, Occ: Agriculture R/o Chitkanpalli Tq: Sedam since died by legal heirs and Others. ...Petitioners

Vs

Chandrakanth S/o Somappa, Age: about 69 years, Occ: Agriculture R/o Chitakanapalli Tq: Sedam and Others. ...Respondents

To,
Respondent- 12Lrs

12(4) Sharanamma (chitkanpalli) W/o Mogalappa Golla, Age: about 31Years Occ:Household R/o Maddur Tq:Kodangal Dist:Vikarabad.

12(6) Sarita (Chitkanpalli) W/o Mahendra Golla, Age:about 26 Years Occ:Household R/o Avusapalli Mandal:Marpalle Dist:Vikarabd (T.S).

12(7) Jyoti (Chitkanpalli) W/o Laxman Golla, Age:about 23Years Occ:House Hold R/o Damastapur Mandal Dharur Dist:Vikarabad (T.S)

Whereas the above named Petitioners and Others have filed above case for drawing final decree as per preliminary decree passed in Os.No.90/2007 against respondents.

That so many times Notice is sent to you to appear in the case but your are avoiding the service of Notice, Whereas you are hereby directed to appear before this court in person or by an Advocate to answer all material questions relating to petition on 24-02-2025 At 11 A.M. Take Notice that in default of your appearance on the day mentioned above the matter will be decided in your absence.

Given under my hand and the seal of the court on this the 17 January 2025.

Sd/-
R.Narayanreddy
Advocate Sedam
For Petitioner

Sd/-
Chief Ministerial Officer
Civil Judge and J.M.F.C Court Sedam